చెరువుల సుందరీకరణకు కృషి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రధాన చెరువుల సుందరీకరణకు ప్రభుత్వం రూ. కోట్లలో ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడ, దోషం చెరువు పరిధిలో రూ.కోటి 50లక్షలతో వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు మంగళవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మక్క చెరువు, సాకి చెరువు, దోషం చెరువు, రామచంద్రాపురంలోని రాయసముద్రం సుందరీకరణకు నిధులు కేటాయించారన్నారు. దోషం చెరువు కట్టపై ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, బండ్లగూడ అధ్యక్షుడు గోపాల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసికోల్లాసం

పటాన్‌చెరు: క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు, మానసికోల్లాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీలో జీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపునకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీరంగూడ జట్టుకి రూ.50వేలు, పటాన్‌చెరు జట్టుకి రూ.25వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్లికార్జుననగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు రఘురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, సత్యనారాయణ, వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జాతర్లను ఘనంగా జరుపుకోవాలి

జిన్నారం(పటాన్‌చెరు): జాతర్లను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సూచించారు. ఖాజీపల్లిలో రేణుకా ఎల్లమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అమ్మవారి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి


జాతరలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఎట్టిగడ్డసంఘం గ్రామంలో బీరప్ప జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కురుమ సంఘానికి రూ. 50వేలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత చేకూరుతుందన్నారు. సంస్కృతీ, కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రాంరెడ్డి, మండల అధ్యక్షుడు సిద్ధన్న, సర్పంచ్‌లు భూపాల్ రెడ్డి, నర్సింలు, గంగన్న, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు చిరు, చింటు గౌడ్, చారి, మోహన్, కృష్ణ, మచ్చేందర్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా దళిత బంధు అమలు చేయాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్


ఇందిరాపార్కు వద్ద మహాధర్నాకు తరలిన కేవీపీఎస్ నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): దేశ వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగుతున్న మహాధర్నాకు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు దళితులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి నిధులు పెంచాలని, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్ సభ్యులను తక్షణమే నియమించాలని, పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, ఎం.మహేష్, మహేందర్, శ్రీనివాస్, విజయ్, ఊశయ్య, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి


బహుమతులు అందిస్తున్న రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో క్రీడా పోటీలను నిర్వహించారు. మంగళవారం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రోజారాణి మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు


వైద్యశిబిరంలో మందుల పంపిణీ

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని ఆయా గ్రామాల్లో చిట్కుల్ సర్పంచ్ నీలం మధు జన్మదిన వేడుకలన మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జిన్నారంలో పుట్టి భాస్కర్ ర్యాలీ నిర్వహించారు. గడ్డపోతారంలో బాలుగారి శ్రీనివాస్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఊట్ల గ్రామంలో మహేశ్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు


అదుపులోకి తీసుకున్న పోలీసులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మహేశ్వరంలో బీజేపీ నిర్వహించబోయే ఆందోళన కార్యక్రమానికి తరలి వెళ్తున్న నాయకులను హద్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం తెలుసుకున్న హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ మహేశ్వరం వెళ్తున్న మల్లేశం గంగ్వార్, ప్రభుచారి, ఓంకార్, వీరన్న తదితరులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని మధ్యాహ్నం వదిలి పెట్టారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న మాధవనాయుడు

కల్హేర్(నారాయణఖేడ్): బల్కంచెల్క తండాలో అభివృద్ధి పనులను పీఆర్ఏఈ మాధవనాయుడు మంగళవారం పరిశీలించారు. తండాలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద సైడ్‌డ్రైన్స్, సెప్టిక్ ట్యాంక్, సీసీ రోడ్డు నిర్మాణం, వివిధ పనులు పరిశీలించారు. జరిగిన పనులపై కొలతలు చేశారు. ఈ కార్యక్రమంలో తండా ప్రముఖులు రూప్‌సింగ్, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తెల్లాపూర్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలారి మధు ముదిరాజ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా సేవాకార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాండు, రవి, చారి, బిక్షపతి, ధరణి రాజు, నరసింహ, సురేష్, యువర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్‌షెట్కార్

మనూరు(నారాయణఖేడ్): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్‌షెట్కార్ అన్నారు. మంగళవారం ముక్టాపూర్‌లో హాత్‌సె హాత్ జోడోలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు పూర్తిగా నమ్మకాని కోల్పోయారన్నారు. ప్రతి గడపకు కాంగ్రెస్‌ని తీసుకపోయే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మణిక్‌రావుపాటిల్, యూత్ జిల్లా నాయకులు శ్రీనివాస్, సాగర్‌శెట్కార్, మాజీ జెడ్పీటీసీ రూప్‌సింగ్, తాహెర్‌అలీ, సంజీవ్‌పాటిల్, బైండ్ల నారాయణ పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం


పటాన్‌చెరు టౌన్: విద్యార్థులతో ఉపాధ్యాయులు


ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఝరాసంగం(జహీరాబాద్): కృష్ణాపూర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. హెచ్ఎంగా మహేశ్, ఎంఈఓగా స్వాతి, ఉపాధ్యాయులుగా పరమేశ్వరి, రక్షణ, అక్షిత, శ్రీలత, శిరీష, గాళప్ప, అభిషేక్, శ్రీకాంత్, రాహుల్ వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమర్జిత్, ప్రధానోపాధ్యాయుడు శివరత్నం, ఉపాధ్యాయులు స్టాలిన్, సురేష్, స్వప్న గ్రామ పెద్దలు బస్వరాజ్ పాటిల్, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం హెచ్ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ...పదో తరగతి విద్యార్థులు బాగా చదివి, మంచి ఫలితాలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతాలక్ష్మి, నాగేశ్వర్, శ్రీదేవి, సుధారాణి పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యాశాఖ మంత్రిగా సూర్యకుమారి, కలెక్టర్‌గా రాజేశ్వరి, డీఈవోగా పావని, ఎంఈఓగా ప్రేమలత, ప్రధానోపాధ్యాయులుగా కీర్తన, ఉపాధ్యాయులుగా రేవంత్, సందీప్, దుర్గాప్రసాద్, నవీన్‌లు వ్యవహరించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


ప్రారంభిస్తున్న సామాజికవేత్త సర్పంచ్, ఎంఈఓ

ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సామాజికవేత్త, పాఠశాల అభివృద్ధి దాత కొలన్ భద్రారెడ్డి, సర్పంచ్ శివలక్ష్మి కృష్ణ, ఎంఈఓ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం బర్దిపూర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్, ఎంపీటీసీ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ రావు, నిర్మలమ్మ పాల్గొన్నారు.

ప్రజాసేవలోనే తృప్తి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: నిరంతరం ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తిగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఆయన జన్మదిన వేడుకలను చిట్కుల్ పరిధిలోని మలన్నదేవస్థానం వద్ద ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు గ్రామాల నుంచి యువకులు, నాయకులు పెద్ద ఎత్తున వచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తన జన్మదినం పురస్కరించుకొని ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు రూ.5 వేల చొప్పున పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇస్నాపూర్ చౌరస్తాలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రేణుక జాతర


బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

ఝరాసంగం(జహీరాబాద్): రేణుక ఎల్లమ్మ జాతర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కుప్పానగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలోని అమ్మవారికి పసుపు కుంకుమలతో అభిషేకం, మహా మంగళహారతి నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి పూజలనంతరం మహిళలు బోనాలు సమర్పించారు.

శాస్త్రీయ విద్యా విధానాన్ని అలవర్చుకోవాలి


బహుమతులను అందజేస్తున్న రవి, ఆంథోనిరెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానాన్ని అలవర్చుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంగారెడ్డిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యా రంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. టాప్ టెన్‌లో సెయింట్ ఆన్ స్కూల్ విద్యార్థి సందిద్య, సెయింట్ ఆంథోనీ విద్యార్థులు సహస్ర, మాళవిక, జోగిపేట్‌లోని సాయి కృష్ణవేణి స్కూల్ విద్యార్థి అభిజ్ఞ శ్రీ రిషి, అరుణ్ కుమార్, సాయి గ్రేష్ స్కూల్ విద్యార్థి శ్రీ హర్ష, కాకతీయ హై స్కూల్ విద్యార్థి అభిషేక్, సాహితీ స్కూల్ విద్యార్థి అయేషా తబుసుం నిలిచారు. వీరికి రవి, సెయింట్ ఆంథోనీస్ పాఠశాల చైర్మన్ ఆంథోనీ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

కంగ్టి(నారాయణఖేడ్): మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చైర్మెన్ మాలిపటేల్ సంగీత వెంకట్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ముజఫరొద్దీన్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరుకానున్నట్లు ఎంపీడీఓ ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ **'కళాశాలపై చర్యలు తీసుకోండి'**

నారాయణఖేడ్: ఫీజులు కడితేనే హాల్‌టికెట్లు ఇస్తామంటూ విద్యార్థులను ఇబ్బంది పెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న నలంద వొకేషనల్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇప్పించాలని ఆయన కోరారు.

◆ **16న జాబ్ మేళా**

సంగారెడ్డి టౌన్: జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుగుణ ఫుడ్స్‌లో (15)ఉద్యోగాలకు మార్చి 16న 11 గంటల నుంచి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని పాత వెలుగు ఆఫీస్, జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010లో సంప్రదించొచ్చని పేర్కొన్నారు.

◆ **శ్రీసిద్ధేశ్వర ఆలయ భూముల కౌలు వేలం**

కంగ్టి(నారాయణఖేడ్): శ్రీ సిద్ధేశ్వర ఆలయానికి చెందిన వ్యవసాయ భూములను కౌలుకు ఇచ్చేందుకు వేలం వేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి శివరుద్రప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న మధ్యాహ్నం 12 గంటలకు కంగ్టిలోని శ్రీ గణేష్ మందిరంలో వేలం నిర్వహిస్తారని తెలిపారు. సర్వేనెంబర్ 179, 180, 181లోని 33.06 ఎకరాల వ్యవసాయ భూమిని వేలంలో పాడుకోవాలని కోరారు. ధరావతుగా రూ.50వేలు ఈఓ, శ్రీసిద్ధేశ్వర ఆలయం పేర డీడీ రూపంలో గానీ, నగదు రూపంలో గానీ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈఓ సూచించారు.

◆ **పార్కుల అభివృద్ధికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురంలో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్ప నగేశ్ తెలిపారు. మంగళవారం శ్రీనివాస్‌నగర్ కాలనీలోని బాలవిహార్ పార్కును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కు సుందరీకరణ పనులు, విద్యుత్ దీపాల ఏర్పాటు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగడ్డ నగేశ్, మల్లేశ్, రాజు, రమేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

◆ **గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు**

పటాన్‌చెరు టౌన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023-2024 విద్యా సంవత్సరం, 5వ తరగతి ప్రవేశానికి ఈ నెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని చిట్కుల్ గురుకుల ప్రిన్సిపల్ ప్రమోద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...4వ తరగతి చదివిన విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష కు అర్హులని పేర్కొన్నారు. మరింత సమాచారానికి 9704550253 పై సంప్రదించాని సూచించారు.

◆ **నల్లపోచమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం**

జిన్నారం(పటాన్‌చెరు): అమీన్‌పూర్ మండలంలోని రాఘవేంద్రకాలనీలో నిర్మిస్తున్న నల్లపోచమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి గడ్డపోతారం సర్పంచ్ ప్రకాశ్‌చారి రూ. 1,00,116/- ల విరాళాన్ని నిర్వాహకులకు మంగళవారం అందించారు. అనంతరం నిర్వాహకులు ప్రకాశ్‌చారికి కృతజ్ఞతలు చెప్పారు.

◆ **సేవాకార్యక్రమాలు అభినందనీయం**



పటాన్‌చెరు టౌన్: చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవాకార్యక్రమాలను మంత్రి కేటీఆర్ అభినందించారు. మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ జన్మదినం పురస్కరించుకొని మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు మొక్క, స్వీట్ బాక్స్‌ను నీలం మధు అందజేశారు.

◆ **నిధులు మంజూరు చేయండి**

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పునర్‌నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్‌కు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అవసరమైన చోట డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు.

◆ **ఉత్తమ సేవలకు ఉమెన్ ఐకాన్ పురస్కారం**



జహీరాబాద్: సామాజిక సేవలతో పాటు ప్రధానోపాధ్యాయురాలిగా ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను వినయ పాటిల్‌కు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. సోమవారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీంరెడ్డి రాష్ట్రంలోని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న మహిళలకు ఉమెన్ ఐకాన్- 2023 అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వినయ పాటిల్‌ను సత్కరించారు.

◆ **పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు**

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ అన్నారు. గడ్డపోతారం, శివానగర్, కిష్టాయిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డె కృష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను వడ్డె కృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేశ్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి**

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మేదపల్లి గ్రామ పంచాయతి ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి కాంచన, ఉప సర్పంచ్ శంకరమ్మ, వార్డు సభ్యులు శివన్న, గ్రామస్తులు సంగమేశ్వర్‌పటేల్, మాణయ్య పాటిల్, ముక్తార్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ **లక్ష్యసాధనలో విద్యార్థులు ముందుండాలి**



నారాయణఖేడ్: లక్ష్యసాధనలో విద్యార్థులు ముందుండాలని ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్ అన్నారు. ర్యాకల్ జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ జీవిత లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. ర్యాకల్ పాఠశాలలో నిత్యం భగవద్గీత శ్లోకాలు, స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు, ఇంగ్లీష్ కథలు, పొడుపుకథలు, రాత్రి చదువులు తదితర వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు పోతె చంద్రశేఖర్, ఉపాధ్యాయులు హన్మాండ్లు, లక్ష్మణ్, భూమయ్య పాల్గొన్నారు.

◆ **కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలి**

కల్హేర్(నారాయణఖేడ్): బాచేపల్లిలో కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని మంగళవారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలపై, కాలినడక వెళ్తున్నవారిని కుక్కలు వెంబడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కల బెడదను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రాజు, పెంటయ్య పాల్గొన్నారు.